క్లుప్తంగా

నేడు పింఛన్ కార్డుల పంపిణీ

కోరుట్లరూరల్: మండలంలోని లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పింఛన్ కార్డులు పంపిణీ చేస్తారని సర్పంచుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు కోరుట్ల పట్టణంలోని కావేరి గార్డెన్‌లో మాదాపూర్, సంగెం, నాగులపేట, కల్లూర్, సర్పరాజ్‌పూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు, మధ్యాహ్నం 2 గంటలకు మోహన్‌రావుపేటలోని శ్రీరామా ఫంక్షన్ హాల్‌లో మోహన్‌రావుపేట, గుమ్లాపూర్, వెంకటాపూర్, చిన్నమెట్‌పల్లి గ్రామాల లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారులకు భోజన సౌకర్యం ఉంటుందని తెలిపారు.

జీవో రద్దు చేయాలి



డీఎంహెచ్‌వోకు వినతిపత్రం ఇస్తున్న వైద్య సిబ్బంది

జగిత్యాల: వైద్య ఆరోగ్య శాఖలోని 142 జీవోను వెంటనే రద్దు చేయాలని వైద్యశాఖలోని పారామెడికల్ ఉద్యోగుల యూనియన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాల కమిటీ సభ్యులు కలెక్టర్, ఎస్పీ, డీఎంహెచ్‌వోకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైద్య రంగానికే గొడ్డలిపెట్టు లాంటి ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రతిపాదికన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 4 వేల పైచిలుకు పోస్టులు రద్దు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జీవో రద్దు అయ్యేంత వరకు తీవ్రంగా పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. డెప్యూటీ డీఎంహెచ్‌వో ఆఫీసర్ పోస్టులను ఎత్తివేయడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి జీవోను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు రామ్మోహన్, రాజశేఖర్, శ్రీధర్, సాగర్‌రావు పాల్గొన్నారు.

ఎఫ్ఎస్‌టీపీని సందర్శించిన విద్యార్థులు



ఎఫ్ఎస్‌టీపీని పరిశీలిస్తున్న విద్యార్థులు

కోరుట్ల: స్వచ్ఛతాహి సేవా పక్షోత్సవాల్లో భాగంగా మున్సిపల్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులు సోమవారం పట్టణంలోని ఎఫ్ఎస్‌టీపీని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎస్ఎఫ్‌టీపీ పని విధానం గురించి వివరించారు. ప్రతీ మూడేళ్లకోసారి సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసుకోవడం, బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేధం తదితర అంశాలను విద్యార్థులకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్ వివరించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ మహేశ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన



పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ తదితరులు

రాయికల్: రాయికల్ పట్టణంలో ఈనెల 27న వినాయక నిమజ్జనం సందర్భంగా మైతాపూర్ కల్వర్టును సోమవారం మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆయన వెంట కమిషనర్ సంతోష్‌కుమార్, ఎస్సై అజయ్, తహసీల్దార్ ఖయ్యూం, ట్రాన్స్‌కో ఏఈ అర్జున్, ఏడీఈ హరీశ్, కౌన్సిలర్ తురగ శ్రీధర్‌రెడ్డి, సోహెల్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి



రక్తదానం చేస్తున్న డ్రగ్గిస్ట్ నాయకులు

జగిత్యాల: ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. వరల్డ్ ఫార్మాసిస్ట్ డేను పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలోని భారతి పిల్లల ఆస్పత్రిలో కెమిస్ట్, డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్, డాక్టర్ సురేశ్‌కుమార్, అజయ్, శ్రీనివాస్, సామాజిక కార్యకర్త రాంచంద్రం, వేణుగోపాల్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు నర్సయ్య పాల్గొన్నారు.



రాయికల్: ఇటిక్యాలలో కుంకుమపూజలో పాల్గొన్న మహిళలు



జగిత్యాలరూరల్: శాఖాంబరి అలంకరణలో గణపతి

గౌరీపుత్రునికి ఘనమైన పూజలు

రాయికల్/కథలాపూర్/జగిత్యాలరూరల్/మల్లాపూర్/కోరుట్లరూరల్/పెగడపల్లి/ధర్మపురి: జిల్లావ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం రాయికల్‌లోని వందేమాతరం యూత్ ఆధ్వర్యంలో అన్నదానం, కుంకుమపూజలు చేపట్టారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం సిరికొండలో ఓం యూత్, భూషణరావుపేటలో శ్రీ గణేశ్ యూత్ తదితర మంటపాల వద్ద అన్నదానం కార్యక్రమాలు చేపట్టారు. జగిత్యాల రూరల్ మండలం మోరపల్లిలో ఫైర్‌యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో విఘ్నేశ్వరున్ని కూరగాయలతో అలంకరించారు. ధర్మపురిలో ఏర్పాటు చేసిన మండపాల్లో డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూజలు చేశారు. మల్లాపూర్ మండలంలో ఆల్ ఫ్రెండ్స్ యూత్ మండపం వద్ద కుంకుమపూజ, వాల్గొండలో దుర్గాసేన యూత్ మండపం వద్ద అన్నదానం చేశారు. కోరుట్ల మండలంలోని జోగిన్‌పెల్లి అంబేద్కర్ సంఘం మంటపం వద్ద కుంకుమపూజ, అన్నదానం చేపట్టారు. పెగడపల్లి మండల కేంద్రంలోని గణేశ్ యూత్ మంటపం వద్ద మహిళలు సోమవారం రాత్రి దీపారాదన చేశారు.



పెగడపల్లి: దీపారాదనలో మహిళలు



కథలాపూర్: సిరికొండలో అన్నదానం



మల్లాపూర్: వాల్గొండలో సహపంక్తి భోజనాలు



ధర్మపురి: వినాయకుడిని దర్శించుకున్న లక్ష్మణ్‌కుమార్

రూ.5 కోట్లతో వసతులు కల్పించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి: ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5కోట్లతో వార్డుల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సూచించారు. మున్సిపల్ సమావేశ మందిరంలో సోమవారం చైర్‌పర్సన్ రాణవేని సుజాత అధ్యక్షతన పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇటీవల ప్రభుత్వం మెట్‌పల్లి మున్సిపాలిటీకి ప్రత్యేకంగా రూ.10కోట్లను మంజూరు చేసిందన్నారు. ఇందులో మొదటి విడతగా రూ.5కోట్లను విడుదల చేసిందని, ఆ నిధులతో అవసరమైన చోట మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అంతకు ముందు 19అంశాలతో కూడిన ఎజెండాకు సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రావు, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే సంజయ్

రాయికల్: బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని వస్తాపూర్ గ్రామానికి చెందిన సుమారు 30 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు జెడ్పీటీసీ జాదవ్ అశ్విని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ చేపడుతున్న పథకాలతో పార్టీలకతీతంగా లబ్ధిపొందుతున్నారని గుర్తుచేశారు. జరగబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దావన్‌పల్లి సర్పంచ్ యమున రవి, నాయకులు మల్లయ్య, భాస్కర్‌రావు, మోతిలాల్‌నాయక్, లక్ష్మి, చిన్నరాజం, తీగల లత, జీవన్ పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణే లక్ష్యం



మాట్లాడుతున్న నాయకులు

కోరుట్ల: సామాజిక తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ స్థాపించినట్లు పార్టీ రాష్ట్ర కన్వీనర్ పాండు యాదవ్ తెలిపారు. సోమవారం కోరుట్లలో మాట్లాడారు. పార్టీ రాష్ట్ర ప్రిసిడియం చైర్మన్‌గా పుంజాల వినయ్‌కుమార్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆయన అధ్యక్షతన మంగళవారం కోరుట్లలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో కోరుట్ల సెగ్మెంట్ తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. నాయకులు నరహరి, రేగొండ దయానంద్, రాజు, వినయ్, గణేశ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



పెగడపల్లి: మానవహారం చేపట్టిన అంగన్‌వాడీలు

పెగడపల్లి/రాయికల్/మల్యాల/వెల్గటూర్: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలుచేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా పెగడపల్లి మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మానవహారం చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. రాయికల్ పట్టణంలో మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. రోజా, లావణ్య, రమాదేవి, పద్మ, రమా, ఉమాదేవి, రాజేశ్వరి, గోదావరి, బుజ్జమ్మ పాల్గొన్నారు. మల్యాల మండల కేంద్రంలో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. డిమాండ్లు నెరవేర్చేవరకు దీక్ష చేస్తామని అన్నారు. వెల్గటూర్‌లో అంబేడ్కర్ చౌరస్తా వద్ద మానవహారం చేపట్టారు. శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేనాటి యుద్ధ వీరుడు వడ్డెర బాబన్న



యామపూర్‌లో పింఛన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మల్లాపూర్: రేనాటి స్వాతంత్ర సమర యుద్ధ వీరుడు వడ్డెర బాబన్న అని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మల్లాపూర్ మండలం పాతదాంరాజుపల్లి వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన బాబన్న విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. 1857 నాటి భారత మొదటి స్వాతంత్ర్య యుద్ధానికి పదేళ్ల ముందే బ్రిటిష్ దుష్టపాలనను తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి వడ్డెర బాబన్న ఎదురించి తిరుగుబాటు చేశారన్నారు. వడ్డెర కుల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేసిన బాబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ కాటిపెల్లి సరోజన, జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మైదాసు శ్రీనివాస్, ఎంపీటీసీ క్యాతం సుజాత పాల్గొన్నారు.

మోసపోతే గోస పడతారు

ఇబ్రహీంపట్నం: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓట్లకోసం వచ్చి మాయమాటలు చెబుతారని, వారి మాటలు నమ్మి మోసపోతే భవిష్యత్‌లో గోస పడుతారని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని యామపూర్‌లో యామపూర్, తిమ్మాపూర్, గొధూర్, ఫకీర్‌కొండాపూర్, వేములకుర్తి, బర్దీపూర్, మూలరాంపూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు పెన్షన్ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఎంపీపీ జాజాల భీమేశ్వరి, జెడ్పీటీసీ భారతి, ఎంపీడీవో ప్రభు, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీవో కృపాకర్, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తదితరులు పాల్గొన్నారు. కాగా పింఛన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి యామపూర్ సర్పంచు తలారీ మనీష, ఎంపీటీసీ బొరిగం వివేకవర్ధిని అలిగి గైర్హాజరయ్యారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అందుకే హాజరుకాలేదని తెలిపారు.

ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

ప్రజా సంక్షేమమే ధ్యేయం

మెట్‌పల్లిరూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. మండలంలోని బండలింగాపూర్‌లో లబ్ధిదారులకు పింఛన్‌కార్డులు, కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు. అంతకుముందు పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

భాగస్వాములవ్వాలి

మెట్‌పల్లిరూరల్: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఏపీడీ శివాజీ అన్నారు. మండలంలోని జగ్గసాగర్‌లో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి చెత్త సేకరణతో పాటు పలు అంశాలపై ప్రజలకు సూచనలు చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీడీ తెలిపారు. ఎంపీడీవో భీ మేశ్, ఎంపీవో మహేశ్వర్, ఏపీవో తిరుపతి, సర్పంచ్ సుగుణ, ఎంపీటీసీ వందన, కార్యదర్శి ప్రశాంత్, నాయకులు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు

రాయికల్: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు సోమవారం ఎంపీడీవో సంతోష్‌కుమార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగ భద్రత కల్పించి పే స్కేలు అమలు చేయాలని, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులు పంచాయతీ ఆపరేటర్లకు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆపరేటర్లు ప్రశాంత్ కుమార్, రమేశ్, విజయ్, కృష్ణహరి, నరేందర్ పాల్గొన్నారు.

స్థలం కేటాయించండి

మల్లాపూర్: పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని రేగుంట విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఇనుగుర్తి ప్రసాద్ సోమవారం తహసీల్దార్ వీర్‌సింగ్‌కు వినతిపత్రం అందించారు. ఆలయంతో పాటు విశ్వబ్రాహ్మణ సంఘ భవనానికి రేగుంట శివారులో ప్రభుత్వ భూమిని కేటాయించాలని తహసీల్దార్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు దురిశెట్టి లక్ష్మణ్, సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె



కథలాపూర్: నిరవధిక సమ్మెలో ఆశావర్కర్లు

మల్లాపూర్/కోరుట్లరూరల్/కథలాపూర్/రాయికల్: ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామని ఆశాకార్యకర్తలు పేర్కొన్నారు. నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం మల్లాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. లయ, శిరీష, సరిత, భూదేవి, ప్రేమలత, లావణ్య, స్వప్న, రమ, వసంత, లత, శాంత, మమత, రాజేశ్వరి, మనమ్మ, శారద, నవ్య పాల్గొన్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్ పీహెచ్‌సీ పరిధిలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. బి.పద్మ, వి.స్వప్న, జి.అన్నపూర్ణ, పి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలకేంద్రంలో చేపట్టిన సమ్మెలో దేవమ్మ, సుమలత, రాధ, రాయికల్‌లో గొల్లవత్తిని అనిత, నల్ల రమ, అల్లె విజయలక్ష్మి, కవిత, జక్కుల అనిత, సుజాత, వసంత, జలజ, లక్ష్మి పాల్గొన్నారు.

సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చేపపిల్లలు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు

మల్లాపూర్: మత్స్య సహకార సంఘాల సమాఖ్య ద్వారా అందిస్తున్న సబ్సిడీ పథకాలను మత్స్యకారులు, గంగపుత్రులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కాటిపెల్లి సరోజనఆదిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యలయ ఆవరణలో గంగపుత్రులకు ప్రభుత్వం ఉచితంగా అందించే చేపపిల్లలను పంపిణీ చేసి మాట్లాడారు. మండలవ్యాప్తంగా 22 కుంటల్లో 2లక్షలకు పైగా చేపపిల్లలను పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో జగదీశ్, వైస్ ఎంపీపీ గౌరు నాగేశ్, మత్స్యశాఖ అధికారులు గంగాధర్, రాజేందర్, భీమయ్య, ఎంపీటీసీ ఆకుతోట రాజేశ్, ఏనుగు రాంరెడ్డి, నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, ఎల్కా కమలాకర్, మొరపు గంగరాజం, ఇనుగుర్తి సరిత, బోక్కల నాగరాజు, ఎండీ.మహబుబ్, చింతల రమేశ్, మత్స్యకారులు ఎల్ల చిన్నదేవయ్య, ఆశయ్య, నికేశ్, గంగాధర్, నర్సయ్య, శ్రీనివాస్, నరేశ్, సురేశ్, భీమయ్య, గంగారాం పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై సదాకర్

జగిత్యాలక్రైం: సైబర్ నేరాల పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల రూరల్ ఎస్సై సదాకర్ అన్నారు. సోమవారం సాయంత్రం జగిత్యాల రూరల్ మండలం మోరపల్లిలో సైబర్ నేరాలు, గణేశ్ నవరాత్రోత్సవాల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ఎలాంటి డీజేలకు అనుమతి లేదన్నారు. బ్యాంక్ అధికారుల పేరుతో పాటు, ఉచిత గిఫ్టులు వచ్చాయని సైబర్ నేరగాళ్లు నమ్మించి ఫోన్‌లో వ్యక్తిగత వివరాలు సేకరించి మోసాలు చేస్తున్నారని, ప్రజలు తమ వివరాలను ఎవరికీ చెప్పవద్దన్నారు. సింగిల్ విండో చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ బొల్లె సత్తమ్మ, ఉపసర్పంచ్ రామ్మోహన్ పాల్గొన్నారు.

ఘనంగా దీన్‌దయాల్ జయంతి



జగిత్యాలటౌన్: నివాళి అర్పిస్తున్న నాయకులు



కోరుట్ల: దీన్‌దయాళ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

జగిత్యాలటౌన్/కోరుట్ల/మెట్‌పల్లిరూరల్/మెట్‌పల్లి: ఏకాత్మత మానవతావాద సిద్ధాంతకర్త శ్రీపండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతిని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. బీజేపీ జిల్లా దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే కోరుట్ల పట్టణంలోని సాయిబాబా ఆలయ సమీపంలో గల దయాల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీజేపి పట్టణ అధ్యక్షుడు దాసరి రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండల అధ్యక్షుడు రాజ్‌పాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జగ్గసాగర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రవీణ్, శ్రీధర్, గంగాధర్, జనార్దన్, రాజేందర్, విజయలక్ష్మి పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్, కుడుకల రఘు, సుంకేటి విజయ్, ఆర్మూర్ రంజిత్, కలికోట శ్రీకాంత్, మద్దెల లావణ్య, పుల్ల సౌజన్య, బొడ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



పార్టీలోకి ఆహ్వానిస్తున్న నర్సింగరావు

మల్లాపూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతున్న కాంగ్రెస్ పార్టీయే తెలంగాణలో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని పీసీసీ డెలిగేట్ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. సోమవారం మండలంలోని చిట్టాపూర్‌లో యాదవ సంఘం సభ్యులు 50మంది కాంగ్రెస్‌లో చేరగా, వారికి కండువా పార్టీలోకి ఆహ్వానించారు. దేశంతో పాటు తెలంగాణలో మార్పు కోసం ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. సర్పంచ్ కడకుంట్ల సాయికుమార్, సీడీసీ మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి, అనంతరెడ్డి, కొత్తపెల్లి రాజరెడ్డి, రాజేందరరెడ్డి, బర్ల మల్లేశ్, దాసరి రాజేశం, అచ్చ లక్పతి, లింగారెడ్డి, గుజ్జెరి శ్రీను, పోచయ్య, ప్రణయ్‌గౌడ్, రమేశ్‌రెడ్డి, రఘు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

వైద్య శిబిరానికి స్పందన

ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్‌లో సోమవారం ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ వైద్య శిబిరం నిర్వహించారు. 140 మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందజేశారు.

లంబాడిపల్లిలో..

మల్యాల: మండలంలోని లంబాడిపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో భవన నిర్మాణ కార్మికులకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేశారు. 102 మంది నుంచి రక్తనమూనాలు సేకరించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఫార్మాసిస్ట్ దినోత్సవం

మెట్‌పల్లి: పట్టణంలో మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు గాజెంగి సుదర్శన్, విజయకృష తదితరులున్నారు.

పోషకాహారం అందించడం అందరి బాధ్యత

మల్యాల: కిశోర బాలికలకుపోషకాహారం అందించే బాధ్యత అందరిదని సీడీపీఓ నర్సింగరాణి అన్నారు. మండల కేంద్రంలోని వాగ్దేవీ హైస్కూల్‌లో కిశోర బాలికలకు మిల్లెట్స్, రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

అవయవదానంపై అవగాహన

ఇబ్రహీంపట్నం: మరణానంతరం అవయవాలు దానం చేయడం వల్ల మరొకరికి మేలు జరుగుతుందని వైద్యాధికారి ఉదయ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో రోగులకు అవగాహన కల్పించారు. స్టాఫ్‌నర్సు రాజేందర్, ల్యాబ్ టెక్నీషియన్ నరేశ్, హెల్త్ అసిస్టెంట్ రఫీక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా న్యాక్ వార్షికోత్సవం



వేడుకల్లో గంగరాజు తదితరులు

కోరుట్ల: కోరుట్ల పట్టణంలో సోమవారం న్యాక్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా న్యాక్ ఇన్‌చార్జి చింత గంగరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. న్యాక్‌లో శిక్షణ పొందిన వారు ఆటాపాటలతో అలరించారు. న్యాక్ సెంటర్‌లో యువతకు పూర్తి స్థాయి వృత్తి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నామని గంగరాజు తెలిపారు. న్యాక్ సెంటర్‌లో శిక్షణకు 91825 19518 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.